MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
TS-bPASS
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్ ®
THE
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 8-05-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



## అత్యాచార బాధితులకు అండగా

# “భరోసా”

**పోక్సో, అత్యాచార కేసుల్లో సమగ్ర సేవలు**

**భరోసా సెంటర్, సిబ్బంది సేవలు**

**అభినందనీయం: జిల్లా ఎస్పీ**



## ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను

# వేగవంతం చేయాలి

### అదనపు సీఈఓ వాసం వెంకటేశ్వర్ రెడ్డి

భారత ఎన్నికల సంఘం చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా, వేగవంతంగా అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అడిషనల్ సీఈఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈఆర్ఓ రాజేందర్, ఏఈఆర్వోలు, బీఎల్వో సూపర్వైజర్లు, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2025 ఓటరు జాబితాలోని అర్హులైన ప్రతి ఓటరును 2002 ఓటరు జాబితాతో అనుసంధానం చేసే ప్రక్రియను ...

## ట్రాన్స్ జెండర్స్‌కు హామీలు.. క్షేత్రస్థాయిలో మాత్రం

# నిర్లక్ష్యం..!



- ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యత ఇస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి
- మహదేవ్‌పూర్, కాటారం మండలాల్లో ట్రాన్స్ జెండర్స్‌కు చోటు లేకపోవడంపై ఆవేదన
- దరఖాస్తులు చేసినా పరిశీలనలోనే పక్కన పెట్టారంటూ ఆరోపణలు

# ఓటర్ జాబితాలో అక్రమాల ప్రక్షాళనకు విజ్ఞప్తి

**కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో నీలం మధు భేటీ**

**స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి**

**ఎన్నికల సమస్యలపై వినతిపత్రం సమర్పణ**

**దొంగ ఓట్ల అంశం కలెక్టర్ దృష్టికి**

**బీఎల్‌ఓలు క్షేత్రస్థాయిలో పని చేయాలి**

**ఇంటింటి సర్వే నిర్వహణపై దృష్టి**

**మరణించిన, వలస వెళ్లిన**



**వారి పేర్ల తొలగింపు**

**రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకూడదు**

**పారదర్శక ఓటర్ల జాబితాతోనే ప్రజా తీర్పు**

**మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్**

# ట్రాన్స్ జెండర్స్‌కు హామీలు.. క్షేత్రస్థాయిలో మాత్రం నిర్లక్ష్యం..!

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల వ్యవహారం మరోసారి చర్చనీయాంశమైంది. ట్రాన్స్ జెండర్స్‌కు గౌరవప్రదమైన జీవనం కల్పించేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమార్లు ప్రకటించినప్పటికీ, మహదేవ్‌పూర్ మరియు కాటారం మండలాల్లో మాత్రం ఆ వర్గాన్ని పూర్తిగా విస్మరించారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇళ్లులేని పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఆశలు కల్పించిన ప్రభుత్వం, సామాజికంగా వెనుకబడిన ట్రాన్స్ జెండర్స్‌కు న్యాయం చేయడంలో విఫలమైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మండలాల్లో పలువురు ట్రాన్స్ జెండర్స్ దరఖాస్తులు సమర్పించినప్పటికీ, అర్హుల జాబితాల్లో వారి పేర్లు కనిపించకపోవడం తీవ్ర అనుమానాలకు తావిస్తోంది. "ప్రభుత్వం మాటల్లో సమానత్వం చెబుతోంది.. కానీ గ్రామ స్థాయిలో మాకు గుర్తింపే లేదు" అంటూ ట్రాన్స్ జెండర్ సంఘాల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు అధికారులు కావాలనే వారి దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టారని, మరికొందరు స్థానిక రాజకీయ ఒత్తిళ్లతో ఎంపికల ప్రక్రియ సాగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పారదర్శకత పాటించాలని ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం వాటి అమలు కనిపించడం లేదని ప్రజలు చెబుతున్నారు. ముఖ్యంగా అత్యంత బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన సమయంలో ట్రాన్స్ జెండర్స్‌ను పక్కన పెట్టడం సామాజిక న్యాయానికి విరుద్ధమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అంశంపై జిల్లా అధికారులు వెంటనే స్పందించి, ట్రాన్స్ జెండర్స్ దరఖాస్తులను ప్రత్యేకంగా పరిశీలించి అర్హులకు న్యాయం చేయాలని సామాజిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**"మాకు కూడా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి" --- ట్రాన్స్ జెండర్స్**

"ప్రభుత్వం ట్రాన్స్ జెండర్స్‌కు ప్రాధాన్యత ఇస్తామని చెబుతోంది.. కానీ గ్రామ స్థాయిలో మాత్రం మమ్మల్ని పూర్తిగా విస్మరిస్తున్నారు". ఇళ్లులేని పేదలమైన తమకు కూడా ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అవకాశం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాము. "మేము కూడా సమాజంలో భాగమే.. మాకు కూడా సొంత ఇల్లు ఉండాలని ఆశపడుతున్నాం. దరఖాస్తులు చేసుకున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు" ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్రాన్స్ జెండర్స్ సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో వారికి ప్రాధాన్యత ఇస్తామని గతంలో ప్రకటించారు. అయితే క్షేత్రస్థాయిలో తమ పేర్లు అర్హుల జాబితాలో లేకపోవడం బాధాకరమని, జిల్లా అధికారులు స్పందించి ట్రాన్స్ జెండర్స్ దరఖాస్తులను ప్రత్యేకంగా పరిశీలించి న్యాయం చేయాలని కోరుతున్నాము.

## 13న పోలీసు వాహన విడిభాగాల బహిరంగ వేలం



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 07:** సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖకు చెందిన వాహనాలలో వినియోగించి కాలం చెల్లిన విడిభాగాలను 13వ తేదీన బహిరంగ వేలం వేయనున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో, మే 13న ఉదయం 11 గంటలకు జిల్లా పోలీసు ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వ్యక్తులు ఈ వేలంలో పాల్గొని వాహన విడిభాగాలను సొంతం చేసుకోవచ్చని సూచించారు. వేలం ద్వారా టైర్లు, ట్యూబ్స్, బ్యాటరీలు, ఇతర వాహన విడిభాగాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.వివరాల కోసం సాయి తేజ 8179412752, నాగార్జున రెడ్డి 9440525162 లను సంప్రదించాలని సూచించారు.

## అత్యాచార బాధితులకు అండగా "భరోసా"

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 07:** గత 10 సంవత్సరాలుగా పోక్సో, అత్యాచార కేసులలో బాధిత మహిళలు, బాలికల భద్రతకు పెద్దపీట వేస్తూ, ఫిర్యాదు నమోదు నుండి న్యాయస్థానంలో తుది తీర్పు వెలువడే వరకు మెడికో లీగల్ సేవలు సహా అన్ని రకాల సేవలను ఒకే గొడుగు కింద అందిస్తూ, బాధిత మహిళల, ప్రజల మన్ననలు పొందుతూ తెలంగాణ భరోసా సేవలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఎస్పీ పేర్కొన్నారు. ప్రస్తుత ఉమెన్ సేఫ్టీ వింగ్ డైరెక్టర్ చారుసిన్హా ఆధ్వర్యంలో భరోసా సెంటర్‌లో శిక్షణ పొందిన సిబ్బంది బాధిత మహిళలను అక్కున చేర్చుకొని వారిలో ధైర్యాన్ని నింపుతూ, సమస్యలతో వచ్చిన వారికి నిష్ణాతులైన భరోసా సిబ్బందిచే కౌన్సిలింగ్ నిర్వహించడం తో పాటు మెడికల్, లీగల్, కాంపెన్సేషన్ తదితర సేవలను ఒకే వేదికపై అందిస్తూ, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా సేవలందిస్తున్నారని సిబ్బంది సేవలను కొనియాడారు. అనంతరం అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ... పోక్సో, అత్యాచార కేసులలో బాధితులు ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేదని, చిన్న సమాచారం అందిన వెంటనే భరోసా సెంటర్ సిబ్బంది మీ చెంతకు చేరుకుని అన్ని రకాల సేవలను అందిస్తారని తెలిపారు. పోక్సో, మహిళలపై నేరాలను నియంత్రించేందు కు పాఠశాలలు, కళాశాలల్లో తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మీకు జరిగిన అన్యాయం గురించి నిర్భయంగా ముందుకు వచ్చి ఫిర్యాదు నమోదు చేయాలని, న్యాయ స్థానం ముందు దోషులకు శిక్ష పడినప్పుడే తిరిగి నేరాలకు పాల్పడేందు కు వెనకడుగు వేస్తారని అన్నారు.సంగారెడ్డి జిల్లా భరోసా సేవలు: పోక్సో కేసులు - 688, అత్యాచార కేసులు - 85కిడ్నాప్ కేసులు - 162, మొత్తం కేసులు - 935, నిర్వహించిన కార్యక్రమాలు - 175, హోమ్ విజిట్స్ - 249, వైద్య పరీక్షలు - 531, మిషన్ వాత్సల్య స్కాలర్‌షిప్ ద్వారా 24 మంది లబ్ధిదారులకు రూ. 6,40,000/- అందజేయడం జరిగింది.పరిహారం పొందిన మొత్తం బాధితులు– 468 మంది, మొత్తం పరిహారం - రూ. 1,83,42,500/- డీఎస్పీ సత్యయ్య గౌడ్, టౌన్ ఇన్స్పెక్టర్ రాము నాయుడు, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ పూలబాయ్, భరోసా కోఆర్డినేటర్ దేవలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితాలో అక్రమాల ప్రక్షాళనకు విజ్ఞప్తి

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 07:** పటాన్‌చెరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. ఓటర్ల జాబితాలోని అక్రమాలను తక్షణమే ప్రక్షాళన చేసి, నిజమైన ఓటర్ల హక్కులను కాపాడాలని ఆయన పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రతీక్ జైన్‌ను గురువారం సంగారెడ్డిలోని ఆయన కార్యాలయంలో నీలం మధు ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న ఎన్నికల సమస్యలపై వినతిపత్రం సమర్పించి, సుదీర్ఘంగా చర్చించారు.ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడాలంటే కేంద్ర ఎన్నికల సంఘం సూచించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. గతంలో పెద్ద ఎత్తున నమోదైన దొంగ ఓట్ల అంశాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఆయన, ఒకే ఇంటి నంబర్‌పై వందలాది ఓట్లు నమోదవడం అప్రజాస్వామి కమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ ఓట్లను గుర్తించి వెంటనే తొలగించాలని, అర్హులైన స్థానిక ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ముఖ్యంగా ఓటర్ల జాబితా తయారీలో కీలక పాత్ర పోషించే బీఎల్‌ఓలు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సర్వే నిర్వహించేలా కఠిన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు.మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్లను తొలగించడంలో నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా పారదర్శక ఓటర్ల జాబితా రూపొందించినప్పుడే నిజమైన ప్రజా తీర్పు వెలువడుతుందని, ఇందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేయాలని నీలం మధు ముదిరాజ్ స్పష్టం చేశారు.

# మోదీ బహిరంగ సభను జయప్రదం చేయండి

**బీజేపీ రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పిలుపు**

**క్రైమ్ మిర్రర్ నేలకొండపల్లి:** వికసిత భారతావని లక్ష్యంగా దేశాన్ని ప్రగతి పథంలో పయనింప చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ అభివృద్ధిని కాంక్షిస్తూ ఈ నెల 10వ తేదీన హైదరాబాద్ రానున్నారు. సుమారు 8 వేల కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేందుకు వస్తున్న క్రమంలో, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహించే భారీ బహిరంగ సభను ఖమ్మం జిల్లా ప్రజలు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు.కార్యక్రమ ఏర్పాట్లలో భాగంగా జిల్లాలో పర్యటిస్తున్న శ్రీధర్ రెడ్డి, స్థానిక కార్యకర్తలతో కలిసి నేలకొండపల్లి మండల కేంద్రంలో గోడ రాతల కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ



మూడవసారి ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా హైదరాబాద్ వస్తుండటం తో ఈ సభకు అత్యంత ప్రాముఖ్యత ఏర్పడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం 2014 నుండి ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలకు పైగా నిధులు కేటాయించిన ఘనత మోదీదేనని ఆయన కొనియాడారు.ఖమ్మం జిల్లా నుండి వేలాది మంది కార్యకర్తలు తరలి వెళ్లేందుకు వీలుగా ప్రత్యేక రైలును ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు అనంత ఉపేందర్ గౌడ్, జిల్లా నాయకులు మన్నె కృష్ణరావు, మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, మండల ఉపాధ్యక్షులు పురాణం దివాకర్ పాల్గొన్నారు. వీరితో పాటు పార్టీ నాయకులు షేక్ షర్ఫుద్దీన్, సూరెపల్లి జ్ఞానరత్నం, గెల్లా చక్రపాణి, సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన గోపి, ఎలిగేటి నర్సింహారావు, ఎలిగేటి వెంకటేష్, జెల్లా సురేష్, బ్రమవరపు ఉదయ్, బానోతు, బ్రమవరపు నాగరాజు, కొడమగుండ్ల స్వామిదాసు, శ్రీనివాసరావు, దేశబోయిన వేణుబాబు, జోగుపర్తి నారాయణరావు, దమ్ములపాటి హరినాథ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని మోదీ సభను విజయవంతం చేయాలని నినదించారు.

## ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 07:** కచ్చితంగా పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో మ్యాపింగ్ ప్రక్రియ నెమ్మదిగా సాగుతుండటాన్ని గమనించామని పేర్కొంటూ, బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించి ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.మ్యాపింగ్ ప్రక్రియలో రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్ల సహకారం తీసుకోవాలని, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లతో సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ఓటర్లలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై అవగాహన కల్పించేం దుకు హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. మరణించిన, బహుళ నమోదులు ఉన్న, ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లను గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, వీవీఐపీ, వీఐపీ ఓటర్ల వివరాలను కూడా గుర్తించాలని తెలిపారు. ప్రతి అర్హత గల ఓటరు తమ వివరాలను మ్యాపింగ్ చేయించుకునేలా సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదని పేర్కొంటూ, సంబంధిత అధికారులు రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని యాక్షన్ ప్లాన్ ప్రకారం ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.

క్రైమ్ మిర్రర్

# కూలీలతో మమేకమై స్వయంగా గడ్డపార పట్టిన సర్పంచ్ రమాదేవి నరసింహ గౌడ్





### ఉపాధి హామీ కూలీలకు అండగా మునుగోడు సర్పంచ్

### కూలీలకు చల్లని పానీయాలు అందజేసిన సర్పంచ్

### వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులకు వెళ్ళే కూలీల పట్ల మానవత్వాన్ని చాటుకున్నారు నల్లగొండ జిల్లా మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్..గురువారం గ్రామ పంచాయతీ పెద్ద చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పనులవద్దకు వెళ్లి సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ పర్యవేక్షించారు..పని ప్రదేశంలో కూలీలతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ..కూలీలతో మమేకమై స్వయంగా గడ్డపార పట్టి కూలీలతో కలిసి కొద్ది సేపు పనిచేసి అందరిలో ఉత్సాహం నింపారు.కూలీలతో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు..

ఎండలు మండిపోతున్న వేల కూలీలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో సర్పంచ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు..ఉపశమనం కలిగించ డానికి చల్లని పానీయాలు అందజేశారు. సమయపాలన పాటించి ఎండ తీవ్రత పెరగకముందే పనులు ముగించుకోవాలని సూచించారు..కూలీలు హర్షం వ్యక్తం చేసి సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు..గ్రామ ప్రజలు ఎండ తీవ్రత దృష్ట్యా వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు..ఫీల్డ్ అసిస్టెంట్ శ్యామల ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపుతుంది

### యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటు వేముల బిక్షం తీవ్ర విమర్శలు

**ఆత్మకూరు(ఎం),మే07/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం నాయిబ్రాహ్మణ సేవా సంఘం గురువారం రోజున ముఖ్యుల సమావేశంలో మాట్లాడుతూనిన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వివిధ కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్‌కు చోటు కల్పించకపోవడం తీవ్ర నిరాశకు గురి చేసిందని యాదాద్రి భువనగిరి జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల బిక్షం ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అనేకసార్లు వినతిపత్రాల ద్వారా ప్రభుత్వం దృష్టికి నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు అంశాన్ని తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో, సభల్లో నాయి బ్రాహ్మణ వృత్తిని ముఖ్యమంత్రి గొప్పగా కొనియాడినప్పటికీ,అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం ఆ వర్గంపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని మండిపడ్డారు. నిజంగా నాయి బ్రాహ్మణుల పట్ల ప్రేమ, శ్రద్ధ ఉంటే వెంటనే ప్రత్యేక నాయి బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి, ఆ కార్పొరేషన్‌కు నాయి బ్రాహ్మణ వర్గానికే



చెందిన వ్యక్తిని చైర్మన్‌గా నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, ఆ నిధులు నేరుగా నాయి బ్రాహ్మణ కుటుంబాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయ ప్రమేయం లేకుండా కార్పొరేషన్ ద్వారా పేద నాయి బ్రాహ్మణ కుటుంబాలను ఆదుకోవాలని, వృత్తి ఆధారిత సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించ కుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వేముల బిక్షం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం) నాయిబ్రాహ్మ సేవా సంఘం మండల అధ్యక్షులు బండి నరేష్, టౌన్ అధ్యక్షులు రాసమల్ల బలరాము,రాసమల్ల దుర్గయ్య, రాచమల్ల నరసింహ ,జంపాల చందు ,అశోక్ ,యాదయ్య, బుగ్గ రాములు ,తదితరు పాల్గొన్నారు.

# కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక శరనార్తులు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**ఆత్మకూరు(ఎం)మే07/క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్రంలో కురుమ సమాజ ఆత్మగౌరవాన్ని నిలబెట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కురుమ కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయం చారిత్రాత్మకమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా కురుమ సమాజం కోరుతున్న కోరికను కురుమ ఏకైక ఎమ్మెల్యేగా తాను అడగగానే కురుమ కులాన్ని గౌరవించి ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,రాష్ట్ర ప్రభుత్వానికి,సంబంధిత మంత్రివర్గానికి ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో



కురుమ సమాజం తరపున తమ మాటను వినిపించగా, వెంటనే స్పందించి కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ప్రభుత్వ చిత్తశు ద్ధికి నిదర్శనమన్నారు.కురుమ అభివృద్ధి, సంక్షేమం, ఆర్థిక పురోగతిని దృష్టిలో పెట్టుకొని తీసుకున్న ఈ నిర్ణయం సమాజానికి కొత్త నమ్మకాన్ని ఇచ్చిందన్నారు. అలాగే కురుమ సమాజానికి సేవ చేసే నాయకుడిని త్వరలోనే కార్పొరేషన్ చైర్మన్‌గా నియమిస్తామని ప్రభుత్వం ప్రకటించడం మరింత ఆనందాన్ని కలిగించిందని తెలిపారు.ఈ ప్రజా ప్రభుత్వం అన్ని కులాలను సమానంగా గౌరవిస్తూ, బీసీల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ సామాజిక న్యాయం దిశగా ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కొనియాడారు.చివరిగా కురుమ సమాజం తరపున మరోసారి రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి,మంత్రివర్గానికి ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# సీఎం రేవంత్ రెడ్డికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన ఆలేరు మండల కురుమ సంఘం

**ఆత్మకూరు(ఎం),మే 07/క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కురుమలను గుర్తించి కురుమల ఆత్మ గౌరవాన్ని పెంచడానికి కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు గాను వారికి మరియు కురుమ కార్పొరేషన్ ఏర్పాటుకై అనునిత్యం కృషి చేసి అసెంబ్లీలో కురుమల ఆత్మ గౌరవం కోసం తన గొంతుక వినిపించి కార్పొరేషన్ ఏర్పాటుకి పలుమార్లు అసెంబ్లీలో ప్రస్తావించిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలన్నకి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసి పాలాభిషేకం చేసిన ఆలేరు కురుమ సంఘం అధ్యక్షులు చిన్నం యాదగిరి,మాజీ అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం,ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజిని బాలామని భాస్కర్, 10 వ వార్డు కౌన్సిలర్ మల్లెల సరిత శ్రీకాంత్, 11 వ వార్డు కౌన్సిలర్ జూకంటి సంపత్ ,12 వ వార్డు కౌన్సిలర్ జెట్ట నీరజ సిద్దులు,కురుమ సంఘం నాయకులు చిమ్మి అబ్బసాయిలు,పేరపు రాములు, కూళ్ల నర్సింహులు,పిక్క శ్రీనివాస్,కొన్నే మల్లేష్,ఎగ్గిడి శ్రీనివాస్,పరపు సిద్దులు,బండ శ్రీను,పేరపు సిద్దులు బుడిగె సిద్దులు,మచ్చ సాయి మల్లయ్య, బల్ల శేఖర్,కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మోటాకొండూర్ లో ప్రధాని నరేంద్రమోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బైక్ ర్యాలీ

### బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీఎత్తున ర్యాలీ



**ఆత్మకూరు(ఎం),మే 07/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూరు మండల కేంద్రంలో బిజెపి జిల్లా పార్టీ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఎల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయుట గురించి గురువారం రోజు మండల కేంద్రంలో బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీకి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, మాట్లాడుతూ నరేంద్ర మోడీ రాష్ట్రానికి వేలకోట్ల నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అనాలోచిత కారణాలవల్ల రాష్ట్రం అప్పుల కుంపటిగా తయారు చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెంప చెల్లు అనిపించేలా బహిరంగ సభను విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పిసరి తిరుమలరెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు జోరుక ఎల్లేష్,జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి, జితేందర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి మల్ల అశోక్,మండల ఉపాధ్యక్షులు గద్దం రమేష్, మండల కార్యదర్శి సీసా సత్యనారాయణ ,బీజేవైఎం మండల అధ్యక్షులు భూమండ్ల సతీష్ ,బీసీ మోర్చా మండల అధ్యక్షులు మహేష్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు బోడ హరికృష్ణ ,చామాపూర్ ఉప సర్పంచ్ పూర్ణ తిరుమలేష్,బూత్ అధ్యక్షులు ఉపేందర్,సాయి, అనిల్,భాస్కర్, రమేష్, బంగారి, క్రాంతి కుమార్, మల్లేష్, గణేష్, తిరుమల్ రెడ్డి,మురళి, బాలరాజు, ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన అడిషనల్ సీఈవో, జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 07:** జిల్లా కేంద్రంలోని పాత డీఆర్‌డీఏ కార్యాలయ ఆవరణలో ఉన్న ఈవీఎం గోడౌన్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గురువారం పరిశీలించారు.సాధారణ తనిఖీల్లో భాగంగా గోడౌన్‌లో భద్రపరచిన ఈవీఎంల భద్రతా ఏర్పాట్లు, నిర్వహణ విధానం వంటి అంశాలను వారు సమీక్షించారు. గోడౌన్ సీళ్లను తనిఖీ చేసి, పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, అమలులో ఉన్న భద్రతా ప్రమాణాలపై అధికారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## తిరందాసు రామలింగంకు ఘన నివాళులు



**చౌటుప్పల్ మీ 7, క్రైమ్ మిర్రర్ :**చౌటుప్పల్ ప్రముఖ వ్యాపారవేత తిరందాస్ జగన్నాథం తండ్రి తిరందాసు రామలింగం దశదినకర్మ ను గురువారం బి ఆర్ కే కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మొగుదల రమేష్ గౌడ్ హాజరై స్వర్గీయ తిరందాస్ రామలింగం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ బాబా షరీఫ్, యువజన కాంగ్రెస్ నాయకులు కంచరకుంట్ల రాంరెడ్డి, మహ్మద్ రఫీ, తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ నాయకుడు గడ్డమీది రవీందర్ ని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**ఆత్మకూరు(ఎం)మే 07/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గడ్డమీది రవీందర్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.



# లాభదాయక పంటల సాగుపై రైతులు దృష్టి పెట్టాలి: కలెక్టర్ ప్రతీక్ జైన్





**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 07:** ప్రస్తుత మారుతున్న వ్యవసాయ పరిస్థితులకు అనుగుణంగా రైతులు డిమాండ్ ఉన్న, లాభదాయకమైన పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 4 నుంచి నిర్వహిస్తున్న రైతు వారోత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా కేంద్రం సమీపంలోని పోతిరెడ్డిపల్లి రైతు వేదికలో వ్యవసాయ, విద్యుత్, రెడ్‌కో శాఖల సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించగా, కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు తమ భూములకు అనుకూలమైన పంటలను ఎంపిక చేసుకుని సాగు చేస్తే అధిక దిగుబడులతో పాటు మెరుగైన లాభాలు పొందవచ్చన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మార్కెట్ అవసరాలు, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకుని పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయం చేయాలని సూచించారు. పంటల సాగుతో పాటు విలువ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి పెట్టాలని, వ్యవసాయంలో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పూర్తిస్థాయిలో సద్విని యోగం చేసుకోవాలని సూచిస్తూ, పీఎం కుసుమ్ కాంపోనెంట్ పథకం కింద సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని రైతులు నిరంతర ఆదాయం పొందేలా ముందుకు రావాలని కోరారు. సహజ వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు లాభదాయకమని, భూమి మరియు బోరు సౌకర్యం ఉంటే సరిపోతుందని తెలిపారు. ఈ పంటకు ప్రభుత్వం 90 శాతం వరకు సబ్సిడీ అందిస్తున్నందున రైతులు ఆసక్తి చూపాలని కోరారు. వ్యవసాయ యాంత్రీకరణ లో భాగంగా ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న డ్రోన్లు, కట్టర్లు, స్ప్రేయర్ల వినియోగంపై అధికారులు ప్రదర్శన నిర్వహించారు. విద్యుత్ శాఖ అధికారులు నాణ్యమైన విద్యుత్ సరఫరా చర్యలు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల వద్ద పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రెడ్‌కో మరియు వ్యవసాయ శాఖ అధికారులు పీఎం కుసుమ్ పథకం, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కొంతమంది రైతులతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడి వారు సాగు చేస్తున్న పంటలు, భూమి వివరాలు తెలుసుకున్నారు. ఐదు ఎకరాల్లో వరి సాగు చేస్తున్నట్లు తెలిపిన రైతుకు లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. జహీరాబాద్, సదాశివపేట, వట్‌పల్లి ప్రాంతాల్లో జొన్నల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరగా, ఆ దిశగా చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్, రెడ్‌కో, వ్యవసాయ శాఖ అధికారులు, ఏవోలు, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణపై దృష్టి.. శిశు గృహాలు, సఖి కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు






**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 07:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని శిశు గృహం, జువైనల్ జస్టిస్ బోర్డ్, సఖి కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం సంస్థ కార్యదర్శి బి. సౌజన్య ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు విద్యార్థుల అభ్యాసంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు.సఖి కేంద్రాన్ని సందర్శించే బాధితుల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జువైనల్ జస్టిస్ బోర్డ్‌లో బాలల హక్కుల రక్షణ చట్టంపై అవగాహన కల్పించారు. ఎవరైనా న్యాయ సంబంధిత సమస్యలు ఎదుర్కొంటే ఉచిత న్యాయ సహాయం అందిస్తామని, అవసరమైతే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సఖి కేంద్రం, శిశు గృహ అధికారులు పాల్గొన్నారు.




# యువజన కాంగ్రెస్ నాయకులు సైనికులుగా పనిచేయాలి

## -యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక గౌడ్

**చౌటుప్పల్,మే 07, క్రైమ్ మిర్రర్:** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ చౌటుప్పల్ లోని వ్యక్తి గత క్యాంపు కార్యాలయంలో మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ స్థాయి కార్యవర్గ సమావేశం నియోజకవర్గం అధ్యక్షులు అబ్బనబోయిన రామకృష్ణ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్య అతిధిగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక గౌడ్ పాల్గొని మాట్లాడుతూ... యువజన కాంగ్రెస్ నాయకులు సైనికులుగా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని, యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలని మౌనిక గౌడ్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జ్ తిరుగుడు రవి,యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పబ్బు శేఖర్ గౌడ్,నియోజకవర్గం ఉపాధ్యక్షులు దొడ్డి శివశంకర్,చౌటుప్పల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, ఆవుల రాజు,పబ్బతి వెంకటేష్,ఉదరి రవి,మర్రిగూడ మండల నాయకులు ఉడుతల లవ కుమార్, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదవారి ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇల్లు

## -చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్



**చౌటుప్పల్,మే 07, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో అన్నమోని పాండు సుశీల కు మంజూరైన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి గురువారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ... పేదవారి ఆత్మగౌరవానికి ఇందిరమ్మ ఇల్లులు ప్రతీక అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఈ చౌటుప్పల మున్సిపాలిటీలోని ప్రతీ పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు అన్నమోని పాండు సుశీల వారి కుమారుడు శివాజీ లు పేద విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు అందజేయాలని కోరుతూ చైర్మన్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్,కౌన్సిలర్ పిల్లలమరి మధుసూదన్, ఏఎంసి డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తోర్పునూరి నరసింహ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు చింతకింది గణేష్, సుర్కంటి బాలకృష్ణారెడ్డి, మొగుదాల వెంకటేష్, యాట సంతోష్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలు “విద్యుత్ ప్రదాతలు” కావాలి

**-ప్రభుత్వము రైతులకు మేలు చేసే కార్యక్రమాలు చేపడుతుంది....**
**-“ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక” రైతు వారము**
**-చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్**
**-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**



**చౌటుప్పల్, మే 7, క్రైమ్ మిర్రర్:** రైతులు తమ వ్యవసాయ పొలాలలో సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటును సద్వినియోగం చేసుకోని “విద్యుత్ ప్రదాతలు” కావాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ తెలిపారు. రైతు వారోత్సవాలు ప్రణాళికలో భాగంగా మే 4 నుండి 9 వరకు 'రైతు వారం' కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని రైతు వేదికలో ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక రైతు వారం కార్యక్రమంను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఇంధన శాఖ, వ్యవసాయ శాఖల సమన్వయంతో రైతుల సాధికారత, సౌరశక్తి వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.'ప్రజాపాలన –ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం రైతులకు మేలు చేసే పలు కార్యక్రమాలను చేపడుతోందన్నారు.అన్నదాత – విద్యుత్ ప్రదాత సౌర విద్యుత్ ప్లాంట్లు రైతులు తమ పొలాల్లో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా 'అన్నదాత' రైతు నుండి 'విద్యుత్ ప్రదాత' గా మారుతారన్నారు.సోలార్ ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్ను డిస్కంలకు విక్రయించి స్థిరమైన ఆదాయం పొందవచ్చు అని అన్నారు. వ్యవసాయ సాగులో సౌర శక్తి వినియోగంపై రైతులు దృష్టి సారించాలని కోరారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా రైతుల కొరకు ప్రభుత్వం ఇలాంటి అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ... రైతులు ప్రభుత్వం చేపడుతున్న పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆదర్శ రైతులుగా గుర్తింపు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి , వ్యవసాయ మండల అధికారి నాగరాజు , కౌన్సిలర్లు కొసనం రాకేష్ రెడ్డి, పాక చిరంజీవి,విద్యుత్ శాఖ అధికారులు,సిఈ ,డిఈ , ఏఈ ,సర్పంచ్ శ్రీధర్ రావు, కాంగ్రెస్ నాయకులు చేన్నగోని అంజయ్య గౌడ్, రైతులు, విద్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలి



**చౌటుప్పల్,మే 7, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ లోని చందన స్కూల్లో నిర్వహించబడుతున్న విజ్ఞాన దర్శిని బాలమేళాలో గురువారం రిసోర్స్ పర్సన్ గీత పాల్గొని విద్యార్థులకు కాగితాలతో బొమ్మలు చేసే ఓరిగామి కళను పిల్లలకు నేర్పించారు. దీని ద్వారా పిల్లలు వృధాగా పడిపోయిన పాత న్యూస్ పేపర్లు, ఇతర పేపర్లతో అందమైన బొమ్మలను తయారు చేయడం నేర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు సృజనాత్మక కళలను పెంపొందించు కోవాలన్నారు.ఈ బొమ్మలు చేయడం సరదాగా ఉండడమే కాకుండా, ఒక కొత్త కళను నేర్చుకోవడం, వారిలోని సృజనాత్మక సామర్థ్యాలను వెలికితీయడానికి తోడ్పడుతుంద న్నారు.ఈ బొమ్మలు సైన్స్ సూత్రాలు అర్థం చేసుకునే ప్రయోగాలు చేయడానికి కూడా తోడ్పడడమే వీటిలోని ప్రత్యేకతన్నారు. సైన్ సూత్రాలను బట్టి పట్టడమే కాకుండా కాగితపు బొమ్మలతో కూడా పెద్ద పెద్ద సైన్సు సూత్రాలను అలవోకగా అర్థం చేసుకుంటూ జీవితాంతం గుర్తు పెట్టుకునే విధంగా చేయడమే బాలమేళాలోని ఓరిగామి ప్రత్యేకతని వివరించారు. కరాటే, గణితం, సైన్స్, స్పోకెన్ ఇంగ్లీష్ వంటి అనేక అంశాలలో కూడా పిల్లలు భాగస్వామ్యం అవుతూ, తామే స్వయంగా చేస్తూ నేర్చుకుంటున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో బాలమేళా కోఆర్డినేటర్స్ అవ్వారు గోవర్ధన్, అవ్వారు రామేశ్వరి, ప్రిన్సిపల్ టి.మల్లేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎండలో హస్కీ కుక్కలు వదిలేసిన నలుగురు అరెస్ట్

**విశ్వాసం చూపే శునకాలను రోడ్డు పై వదిలిన మానవత్వం లేని మనుషులు**

**ఒక కుక్క మృతి మిగిలిన వాటికి ప్రాణాపాయం**

**సీసీటీవీ ఆధారాలతో నిందితుల గుర్తింపు**

**వాహనం సీజ్.. క్రూరత్వంపై కేసు నమోదు - చట్టపరమైన చర్యలు**

**రక్షించిన కుక్కలు ఎన్‌జీఓకు అప్పగింత**

**లైసెన్స్ వివరాలపై అధికారుల దృష్టి**





**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 07:** మానవత్వం లేకుండా 11 సైబీరియన్ హస్కీ కుక్కలు, ఒక జర్మన్ షెఫర్డ్ కుక్కను గ్రామ శివారులో వదిలిపెట్టిన ఘటనలో నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనలో ఎండను తట్టుకోలేక ఒక హస్కీ కుక్క మృతి చెందగా, మిగిలిన కుక్కలు ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాయి. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపిన వివరాల ప్రకారం, బిడిఎల్ భానూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నందిగామ గ్రామ శివారులో ఆక్సిజన్ కౌంటీ, కేశవనగర్ వెంచర్ ప్రాంతాల్లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ విషయమై క్రైమ్ నంబర్ 127/2026గా కేసు నమోదు చేసి, బీఎన్ఎస్ సెక్షన్ 325తో పాటు జంతువుల పట్ల క్రూరత్వాన్ని నిరోధించే చట్టం 1960లోని సెక్షన్ 11(1)(అ) కింద చర్యలు తీసుకున్నారు. సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాల ఆధారంగా టిఎస్07 యుజి6451 వాహనాన్ని గుర్తించిన పోలీసులు, మియాపూర్‌లోని కల్వరీ టెంపుల్ సమీపంలో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. చల్లని ప్రాంతాల్లో ఉండే హస్కీ కుక్కలను ఎండలో వదిలేయడంతో ఒకటి మృతి చెందగా, మిగిలినవి అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి ఏర్పడింది. స్థలం సరిపోకపోవడం, కుక్కల వయస్సు పెరగడం కారణంగా నిందితులు ఈ చర్యకు పాల్పడినట్లు ఎస్పీ తెలిపారు. రక్షించిన 11 హస్కీ కుక్కలను స్వాన్ ఎన్‌జీఓకు అప్పగించినట్లు, కల్వరీ టెంపుల్ యాజమాన్యానికి సంబంధించిన లైసెన్స్ వివరాలపై జీహెచ్ఎంసీ అధికారులకు లేఖ రాసినట్లు పేర్కొన్నారు. అరెస్ట్ అయిన నిందితులు నీతిపూడి సత్యనారాయణ అలియాస్ మోజేష్, వండలూరి సుధీర్ బాబు, మద్ద సుందర్ సింగ్, సపతి అన్నవరం సత్యనారాయణ లు ఉన్నారు. పోలీసులు వీరిని రిమాండ్‌కు తరలించారు.



## విశాలభారతిలో ఘనంగా వరల్డ్ అథ్లెటిక్ డే సంబరాలు

**చౌటుప్పల్,మే06,క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ పట్టణంలోని విశాల భారతి హై స్కూల్ నందు వరల్డ్ అథ్లెటిక్ డే సందర్భంగా పాఠశాలలో సమ్మర్ క్యాంప్‌లో పాల్గొన్న విద్యార్థులకు వివిధ రకాల ఆటలను, డాన్స్, రన్నింగ్, ఋబిక్ క్యూబ్ వంటి క్రీడలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి ప్రసన్నాంజనయులు, ద్వితీయ బహుమతి ధీక్షిత్ గెలుపొందినట్లు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి జెండా ఊపి ఆటలను ప్రారంభించారు. కరస్పాండెంట్ మాట్లాడుతూ... వివిధ ఆటలు మానవ శరీరానికి ఏ విధంగా ఉపయోగపడతాయో తెలియజేశారు.అలాగే రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా రవీంద్రనాథ్ ఠాగూర్ గొప్పతనం గూర్చి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి, పాఠశాల ఫౌండర్ కందుల మల్లారెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యం శ్రీనివాస్, ఆంటోని,పిఈటి ప్రవీణ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా ఇన్చార్జిగా పెద్దగోని రమేష్ గౌడ్ నియామకం



**చౌటుప్పల్,మే 7, క్రైమ్ మిర్రర్ :** జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ పెద్దగోని రమేష్ గౌడ్ జవహర్ బాల్ మంచ్ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జిగా నియమితులయ్యారు. జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర చైర్మన్ మామిడి రిషికేష్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ గా రాష్ట్ర కో ఆర్డినేటర్ పెద్దగోని రమేష్ గౌడ్ ను గురువారం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పెద్దగోని రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. టిపిసిసి జవహర్ బాల్ మంచ్ బాలల సాధికారతకు సంబంధించి కార్యక్రమాలు చేపట్టాలని, బాలల్లో నాయకత్వ లక్షణాలు, శాస్త్రీయ దృక్పథం పెంపొందించడంతో పాటు, ప్రాథమిక విధులు, గాంధీ, నెహ్రూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జవహర్ బాల్ మంచ్ ఉద్దేశమని, సంగారెడ్డి జిల్లాలో జవహర్ బాల్ మంచ్ గురించి అవగాహన కార్యక్రమాలు చేపడుతామని రమేష్ గౌడ్ తెలియజేసారు. కాంగ్రెస్ పార్టీ మరియు జవహర్ బాల్ మంచ్ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ నియామకాన్ని ప్రకటించిన రిషికేష్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. తనకు ఈ అవకాశం రావడానికి తనను వెన్ను తట్టి ప్రోత్సహించి సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## శ్రీవెంకటరమణ జూనియర్ కాలేజ్ అధినేత నాలం అయ్యప్పను శాలువాతో సన్మానించీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన విఆర్ కాలేజ్ అధ్యాపకులు కమలాకర్ కుంతవత్

**ఆత్మకూరు(ఎం), మే07/క్రైమ్ మిర్రర్:** వెంకటరమణ జూనియర్ కాలేజ్ అధినేత, ప్రముఖ విద్యావేత్త, భవిష్యత్ తరాలకు ఆణి ముత్యాలైన విద్యార్థులకు మార్గ దర్శకులై, అనునిత్యం విద్యార్థుల భవిష్యత్తు రూప కర్తలుగా శ్రమిస్తూ, క్రమశిక్షణకు మారు



పేరుగా, విద్యార్థుల జీవితాలను రూపుదిద్దడంలో ఒక శిల్పిగా, కల్లకపటం ఎరుగని,కల్మషం తెలియని మంచి మనస్సు కలిగిన మార్గదర్శకులు నాలం అయ్యప్పకి నవ సామాజికవేత్త, విఆర్ కాలేజ్ అధ్యాపకులు కమలాకర్ కుంతవత్ గురువారం రోజు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లకు అనుమతులు తప్పనిసరి

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు. జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం మే 07** ప్రీ కాన్సెప్షన్ అండ్ ప్రీ నేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ చట్టం, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అమలుపై జిల్లాస్థాయి సమీక్ష సమావేశం గురువారం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు, స్కానింగ్ కేంద్రాలు, ల్యాబ్‌ల నిర్వహణ, అనుమతులు, నిబంధనల అమలుపై సమావేశం లో సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్‌కు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ఆసుపత్రులు, ల్యాబ్‌లపై కఠిన చర్యలు తీసుకుని అవసరమైతే సీజ్ చేయాలని సూచించారు. అనుమతులు లేకుండా లేదా నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న డయాగ్నస్టిక్ సెంటర్లు, స్కానింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. వైద్యశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం




ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లలో ఉన్న లోపాలను గుర్తించి వారికి తగిన సూచనలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు, నిబంధనలు పాటించని సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే సీజ్ చేయాలని స్పష్టం చేశారు.డయాగ్నస్టిక్ సెంటర్లలో పరీక్షల ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలని, ప్రజల నుంచి అధిక ధరలు వసూలు చేయకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అలాగే ప్రతి సంస్థలో రిజిస్ట్రేషన్ పత్రాలు, అనుమతులు, అర్హత కలిగిన సిబ్బంది వివరాలు అందుబాటులో ఉండాలని తెలిపారు

.

అర్హతలు లేకుండా వైద్యం నిర్వహిస్తున్న ఆర్ఎంపీ వైద్యులపై కూడా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. అర్హతలకు మించి వైద్య సేవలు అందిస్తున్నట్లు గుర్తించినట్లయితే సంబంధిత ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను వెంటనే సీజ్ చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ వైద్య సేవలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రీ కాన్సెప్షన్ అండ్ ప్రీ నేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ చట్టాన్ని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేయాలని, గర్భ లింగ నిర్ధారణ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎటువంటి ఉపేక్ష ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. స్కానింగ్ సెంటర్ల రికార్డులు, రిజిస్టర్లు, ఫారమ్‌లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.సమావేశంలో భాగంగా రెన్యువల్ కోసం వచ్చిన 46 దరఖాస్తులను కమిటీ పరిశీలించింది. వైద్యశాఖ అధికారులు చెక్ లిస్ట్ ఆధారంగా అన్ని ఆసుపత్రులు, ల్యాబ్‌లు, డయాగ్నస్టిక్ సెంటర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ గ్లోబల్ సలహాదారులుగా కౌటికే విఠల్ నియామకం

**చౌటుప్పల్,మే 7, క్రైమ్ మిర్రర్ :** ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ గ్లోబల్ సలహాదారులుగా ప్రముఖ చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ సలహాదారు, సేవా కార్యక్రమాల నిర్వాహకుడు కౌటికే విఠల్ ని సంస్థ గ్లోబల్ చైర్మన్ టీ.జీ. వెంకటేష్ ప్రత్యేక సమావేశంలో నియమించారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీ.జీ. వెంకటేష్ మాట్లాడుతూ...కౌటికే విఠల్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. వారు ఎన్నో సంవత్సరాలుగా భారతదేశంలో చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ సలహాదారులలో అగ్రస్థానంలో కొనసాగుతున్నారని తెలిపారు. తమ పాలసీదారుల జన్మదినోత్సవాల



సందర్భంగా ప్రతి సంవత్సరం వెయ్యిమందికి ఉచిత అన్నదానం నిర్వహించడం, చలికాలంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం, ఎండాకాలంలో వేలాది మందికి ఉచితంగా నీటి బాటిళ్లు అందించడం వంటి అనేక సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో విశేష గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఇలాంటి సేవాభావం, నాయకత్వ లక్షణాలు, సమాజ పట్ల అంకితభావాన్ని గుర్తించి ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ గ్లోబల్ సలహాదారులుగా నియమిం చినట్లు తెలిపారు.. అనంతరం కౌటికే విఠల్ మాట్లాడుతూ... తనకు ఈ పదవీ బాధ్యతలు ఇచ్చిన సందర్భంగా తాను ఆర్యవైశ్య సంఘం అభివృద్ధి కీ తొడ్పాటు అందిస్తానని తెలిపారు.ఈ సభ సభకు మడుపల్లి రవి గుప్త ,అధ్యక్షత వహించాగా ఈ కార్యక్రమంలో బి ఎన్ చారీ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా గూటిగా మారుతున్న మహదేవపూర్ మండల గ్రామాలు

**- అక్రమ తయారీ, విక్రయాలపై తెలంగాణ రక్షణ సేన ఆందోళన**

**- ఎక్సైజ్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని పలు గ్రామాలు గుడుంబా తయారీ మరియు విక్రయాలకు కేంద్రాలుగా మారుతున్నాయని తెలంగాణ రక్షణ సేన జిల్లా నాయకుడు పూతల నవీన్ ఆరోపించారు. మహదేవపూర్ మండలం, కాళేశ్వరం, మద్దులపల్లి పరిధిలోని కొన్ని గ్రామాల నుంచి కొందరు వ్యక్తులు ఎలాంటి భయం లేకుండా అక్రమంగా గుడుంబా తయారీ చేసి విక్రయాలు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన గుడుంబాను కొందరు



వ్యక్తులు రహస్యంగా తయారు చేసి విచ్చలవిడిగా అమ్ముతున్నారని, దీనివల్ల ప్రజల ఆరోగ్యం తీవ్ర ప్రమాదంలో పడుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు హానికరమని తెలిసినా కూడా అక్రమ వ్యాపారులు లాభాల కోసం గుడుంబా విక్రయాలను కొనసాగిస్తున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో సంబంధిత ఎక్సైజ్ మరియు ఆబ్కారి శాఖ అధికారులు వెంటనే స్పందించి గుడుంబా తయారీ కేంద్రాలు, రవాణా మార్గాలు, విక్రయ స్థావరాలపై ప్రత్యేక దాడులు నిర్వహించాలని పూతల నవీన్ డిమాండ్ చేశారు. అక్రమ గుడుంబా తయారీదారులపై కఠిన చర్యలు తీసుకుని ప్రజారోగ్యాన్ని కాపాడాలని ఆయన కోరారు. అధికారులు నిర్లక్ష్య ధోరణి వీడి గ్రామాల్లో అక్రమ మద్యం నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలంగాణ రక్షణ సేన నాయకులు విజ్ఞప్తి చేశారు.

# ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి లేక సమస్యలు పట్టించుకోకుండా ఫోటోలకు ఫోజులు ఇస్తూ కాలం గడుపుతున్న ఎమ్మెల్యే





## ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**ఆత్మకూరు(ఎం),మే07/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రెండున్నరేళ్ల పాలనలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని, ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కేవలం ఫోటోలకు ఆయన ఫోజులు ఇస్తూ కాలం గడుపుతున్నారని మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆరోపించారు.గురువారం రాజాపేట మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజలకు భారీ హామీలు ఇచ్చిన ఎమ్మెల్యే ఐలయ్య, వాటి అమలులో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ప్రస్తుతం ప్రజలకు అందుబాటులో కూడా లేకుండా పోయారన్నారు. రాజాపేట మండలానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం 15వ ప్యాకేజీ కింద కాల్వల పనులను సగం వరకు పూర్తి చేశామని తెలిపారు. మిగిలిన పనులను ఆరు నెలల్లో పూర్తి చేస్తానని ఐలయ్య హామీ ఇచ్చినా, రెండున్నరేళ్లు గడిచినా ఒక్క అడుగు ముందుకు పడలేదని మండిపడ్డారు. సాగునీరు అందక పంటలు ఎండిపోతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై నెలరోజులు గడిచినా కేవలం 20 శాతం ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించకపోవడం, ప్రణాళికాబద్ధంగా వ్యవహరించకపోవడం వల్ల రైతులు రోజుల తరబడి ధాన్యం అమ్ముకునేందుకు ఎదురుచూడాల్సి వస్తోందన్నారు. రైతుల పాలిట ఈ ప్రభుత్వం శాపంగా మారిందన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 300 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, వారి కుటుంబాలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతు భరోసా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని, మూడు విడతల రైతు భరోసా నిధులను విడుదల చేయకుండా మూడుసార్లు ఎగ్గొట్టిందన్నారు. రైతులు రాత్రింబవళ్లు ఎరువుల కోసం క్యూ లైన్లలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.అలాగే ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేష్, పీఏసీఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ సందిళ్ల భాస్కర్ గౌడ్, గుంటి మధుసూదన్ రెడ్డి, చింతల పూరి వెంకట్రామిరెడ్డి, ఎర్ర గోగుల జశ్వంత్, ఎడ్ల నరేష్ రెడ్డి, సర్పంచులు చింతల సంపత్, బొడ్డు భాస్కర్, గోపిరెడ్డి, నరేష్ రెడ్డి, మోత్కుపల్లి బాలకృష్ణ, దగ్గుల విష్ణు పాల్గొన్నారు.

# స్నేహ సమ్మర్ హాలిడేస్ క్యాంపును విజయవంతంగా నిర్వహించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు




**యాదాద్రి జిల్లా,మే 07,క్రైమ్ మిర్రర్ :** కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డి.ఆర్.డి.ఎ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "స్నేహ -- సమ్మర్ హాలిడేస్ క్యాంప్" కార్యక్రమం అమలుపై జిల్లా స్థాయి కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ..బాలికల భద్రత,పోషణ,సాధికారత మరియు ఆరోగ్య పరిరక్షణ లక్ష్యాలతో చేపడుతున్న "స్నేహ" కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాలలోని కిశోర బాలికలకు అవగాహన కల్పిస్తూ, వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ పెట్టి మంచి నడవడికను పిల్లలకు అలవర్చాలని,తల్లిదండ్రులు క్రమశిక్షణతో ఉంటేనే పిల్లలు కూడా అదే క్రమశిక్షణతో ఉంటారన్నారు.ఈ కార్యక్రమ విజయవంతానికి మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, పోలీస్ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ.. సమ్మర్ హాలిడేస్ క్యాంపుల ద్వారా కిశోర బాలికలకు ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రత, పోషకాహారం, బాల్య వివాహాల నివారణ, వ్యక్తిత్వ వికాసం, జీవన నైపుణ్యాలు మరియు నాయకత్వ లక్షణాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, యోగా, కళా నైపుణ్యాల అభివృద్ధికి సంబంధించిన శిక్షణలు కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో శోభారాణి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు,జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, యువజన క్రీడలు అధికారి ధనాంజనేయులు, జిల్లా సమాఖ్య ప్రధాన కార్యదర్శి పల్లవి, కోశాధికారి అలివేలు అన్ని మండలాల ఏపీఎంలు, అంగన్వాడీ టీచర్లు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మే 11 నుంచి జనగణన

## ఇంటింటికి ఎన్యూమరేటర్లు

## సహకరించాలంటూ ప్రజలకు కమిషనర్ విజ్ఞప్తి



**రామకృష్ణాపూర్ మే 7 (క్రైమ్ మిర్రర్)** భారత జనగణన--2027లో భాగంగా తొలి దశ ఇండ్ల జాబితా, ఇండ్ల గణన కార్యక్రమాన్ని ఈ నెల 11 నుంచి జూన్ 9 వరకు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం నియమితులైన ఎన్యూమరేటర్లు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తారని పేర్కొన్నారు.పట్టణ ప్రజలు ఎన్యూమరేటర్లు అడిగే 33ంl ప్రశ్నలకు సరైన సమాచారం అందించి జనగణన కార్యక్రమానికి సహకరించాలని కోరారు.ఎన్యూమరేటర్లు ప్రభుత్వ గుర్తింపు కార్డులతో వస్తారని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.స్వీయ గణన కోసం అందుబాటులో ఉన్న (ఎస్.ఈ సి.ఈ.ఎన్.ఎస్.యు ఎస్. జీవో వి.ఇన్) పోర్టల్లో ఆదివారం లోపు వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.ఆన్లైన్లో గణన పూర్తి చేసిన వారు పొందిన నమోదు ఐడీని భద్రపరచుకుని,ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్లకు చూపించాలని సూచించారు.జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సీఎంకి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి కృతజ్ఞతలు

### ఆత్మకూరు ఎం కురుమ సంఘం నాయకులు కోరే మల్లేష్ కురుమ



**ఆత్మకూరు(ఎం),మే07/క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్రంలో కురుమ సమాజ ఆత్మగౌరవాన్ని నిలబెట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కురుమ కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయం చారిత్రాత్మక మైనది. ఎన్నో సంవత్సరాలుగా కురుమ సమాజం కోరుతున్న గత ప్రభుత్వాలు పట్టించుకోకపోయినా, కురుమ సమాజానికి ఏకైక ఎమ్మెల్యేగా ఉన్న బీర్ల ఐలయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందించగా వెంటనే స్పందించి సానుకూలంగా నిర్ణయం తీసుకోవడం ఎంతో హర్షణీయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి,సంబంధిత మంత్రివర్గ సభ్యులకు మరియు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి కురుమ సమాజం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.కురుమ సమాజ అభివృద్ధి, సంక్షేమం మరియు ఆర్థిక పురోగతిని దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఈ నిర్ణయం సమాజానికి కొత్త నమ్మకాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాలను సమానంగా గౌరవిస్తూ, బీసీల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ సామాజిక న్యాయం దిశగా ముందుకు సాగుతుండటం అభినందనీయం.మరొక్కసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కురుమల ముద్దుబిడ్డ బీర్ల ఐలయ్యకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని కురుమ సంఘం మండల నాయకులు కోరే మల్లేష్ కురుమ.

## నాపై దాడి చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** సూర్యాపేట జిల్లా నాగారం మండల పరిధిలోని పసునూరు గ్రామానికి చెందిన ఇరుగు నరసింహ తండ్రి ఎల్లయ్య గత ఐదు సంవత్సరాల కింద అరూరు గ్రామానికి బతుకుతెరువు కోసం వచ్చారు అరూరు గ్రామానికి చెందిన జింకల బాలరాజు వద్ద గొర్ల కాపరిగా పనిచేస్తున్నారు బుధవారం సాయంత్రం గొర్లు మేపుతుండగా గ్రామానికి చెందిన ఒక వ్యక్తి నా వద్దకు వచ్చి ఇక్కడ గొర్రెలు ఎందుకు మేపుతున్నావు అని బూతులు తిడుతూ కులం పేరుతో దూషిస్తూ ఇష్టం వచ్చినట్టుగా కర్రతో కొట్టాడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి రామన్నపేట ఏరియా ఆసుపత్రికి వైద్య చికిత్స నిమిత్తం వెళ్లడం జరిగింది.నాపై దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులను బాధితుడు కోరారు.



## పొన్నగాని జహంగీర్ గౌడ్ ని పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**ఆత్మకూరు(ఎం),మే07/క్రైమ్ మిర్రర్:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజు మండల కేంద్రంలో వార్త విలేకరి జహంగీర్ తల్లి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి.వీరివెంటా బిఆర్ఎస్ మండల నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి, కరుణాకర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## అర్హులైన లబ్ధిదారుల ఎంపికే లక్ష్యం



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరు ప్రక్రియలో భాగంగా, రెండు రోజుల పాటు నిర్వహించే ఇంటర్వ్యూలు, గురువారం పారదర్శకంగా ప్రారంభమయ్యాయి. మొత్తం 12 యూనిట్ల కోసం 28.20 లక్షల నిధులను ప్రభుత్వం కేటాయించగా, మొదటి రోజు ఇంటర్వ్యూలకు దరఖాస్తు చేసుకున్న 83 మంది అభ్యర్థులకు గాను, 66 మంది హాజరై తమ ధృవీకరణ పత్రాలను సమర్పించారు. మిగిలిన అభ్యర్థులకు శుక్రవారం ఇంటర్వ్యూలు కొనసాగుతాయని, అనంతరం సంబంధిత బ్యాంకు మేనేజర్ల నుండి, బకాయిలు లేని వారి జాబితాను సేకరించి, అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తామని, ఎంపీడీఓ మునయ్య తెలిపారు. అర్హులైన లబ్ధిదారుల తుది జాబితాను తదుపరి చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపనున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో రవి కుమార్, బ్యాంక్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పొద్దుటూరు గ్రామంలో లింగ సమానత్వంపై కిషోర్ బాలికల శిక్షణా కార్యక్రమం



క్రైమ్ మిర్రర్ -- శంకర్ పల్లి గురువారం పొద్దుటూరు గ్రామంలో లింగ సమానత్వంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ హాజరయ్యారు. బి. లక్ష్మీ,నరసింహ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి మహిళలు మరియు పురుషులు సమానంగా భాగస్వాములు కావాలని తెలిపారు. బాలికలు విద్యలో, ఉపాధిలో ముందుకు రావడానికి కుటుంబం మరియు సమాజం నుండి ప్రోత్సాహం అవసరమని అన్నారు. పాపగారి ఆశీర్వాదం బాలల హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మాట్లాడుతూఈ కార్యక్రమంలో కిషోర్ బాలికలకు లింగ సమానత్వం, మహిళల హక్కులు, బాల్య వివాహాల నివారణ, మరియు విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అలాగే, బాలికలు తమ హక్కులను తెలుసుకుని ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ లక్ష్మి ,పస్కూల్ హెచ్ఎం మేడం ఎంవీ ఫౌండేషన్ నాగమణి మంగ, ఎం మంగ, సంఘాల సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వెంకన్న గుట్టలో వైభవంగా 9వ వార్షిక బ్రహ్మోత్సవాలు





**మే 8 నుంచి 12 వరకు ఘనంగా ఉత్సవాలు**

**- భక్తులకు దేవస్థానం ఆహ్వానం**

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ )** అత్తాపూర్ సర్కిల్ మైలార్దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని వెంకన్న గుట్ట, టి.ఎన్.జి.ఓస్ కాలనీ, పద్మశాలిపురం, కాటేదాన్‌లో ఉన్న శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ సాలాగ్రామ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో 9వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థాన నిర్వాహకులు తెలిపారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయరు స్వామి వారి మంగళాశాసనములతో మే 8 నుండి మే 12 వరకు ఈ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఆరాధన, సేవాకాలం, విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ద్వారా తోరణ ధ్వజ కుంభారాధన, నిత్యావహనం, నివేదన శాత్తుమొరై వంటి విశిష్ట వైదిక కార్యక్రమాలు నిర్వహిం చనున్నారు.మే 9న లక్ష్మీనారాయణీష్టి, ఎదుర్కోలు, స్వామివారి కళ్యాణ మహోత్సవం, పల్లకి సేవ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. అదే రోజు రాత్రి భక్తులకు అన్నప్రసాద వితరణ చేయనున్నారు.మే 10న వసంతోత్సవం, విష్ణుసహస్రనామ పారాయణం, మహాదాశీర్వచనం, సదస్యం కార్యక్రమాలు జరగను న్నాయి. మే 11న చక్రతీర్థం, మహాపూర్ణాహుతి, ధ్వజారోహణం, ద్వాదశ ప్రదక్షిణలు, శ్రీపుష్పయాగం వైభవంగా నిర్వహించనున్నారు.అలాగే మే 12న హనుమజ్జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని పంచామృతాభిషేకం, విశేష అర్చనలు, తమల పాకులతో అర్చనలు, 108 అరటిపండ్లతో ప్రత్యేక పూజలు, అప్పులమాల, వడమాలతో మహాపూజలు నిర్వహించనున్నట్లు దేవస్థాన అర్చకులు తెలిపారు.ఈ బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను సేవించి శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ సాలాగ్రామ వేంకటేశ్వర స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు కావాలని దేవస్థాన అర్చకులు శ్రీమన్నారాయణ చార్యులు దేవాలయ కమిటీ సభ్యులు కోరారు.

# క్యాతనపల్లి ఇళ్ల పట్టాల సమస్యను పరిష్కరించండి

**జిల్లా కలెక్టర్ కుమార్ జిల్లా కుమార్ దీపక్ ను కోరిన చైర్ పర్సన్ సంధ్యారాణి**

**సానుకూలంగా స్పందించిన కలెక్టర్**



**మంచిర్యాల, మే 7 (క్రైమ్ మిర్రర్)** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఇళ్ల పట్టాల సమస్యపై మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ సంధ్యారాణి రాజారమేష్ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. సింగరేణి ప్రాంతంలో నివసిస్తున్న అర్హులైన కుటుంబాలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జీఓ నెం.76 ద్వారా వేలాది కుటుంబాలకు ఇళ్ల పట్టాలు అందించారని, ప్రస్తుతం కూడా అర్హులైన వారికి పట్టాలు ఇవ్వాల్సిన అవసరం ఉందని చైర్‌పర్సన్ వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ కుమార్ దీపక్, ఇల్లు నిర్మించుకుని నివసిస్తున్న అర్హులైన వారికి ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకుని పట్టాలు మంజూరు చేసే అవకాశ ముందని తెలిపారు. అలాగే మున్సిపాలిటీ అభివృద్ధి పనులు, నిధుల వినియోగంపై వంటి అంశాలపై కూడా చర్చించారు. మున్సిపల్ నిధులను పారదర్శకంగా వినియోగించాలని సూచించిన కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శంకర్, స్వర్ణలత, శేఖర్, వెంకన్న శ్రీను, సీనియర్ నాయకులు రామిడి కుమార్, యువ నాయకులు లక్ష్మీకాంత్, మణికుమార్ పాల్గొన్నారు.

# శాలిగౌరారం పోలీసులపై వస్తున్న ఆరోపణలు అవాస్తవం

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ స్పష్టం**

**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** శాలిగౌరారం పోలీస్ స్టేషన్ పరిధిలో, గిరగాని సురేష్ అనే వ్యక్తిని పోలీసులు కొట్టినట్లు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలు, పూర్తిగా అవాస్తవమని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ ఘటనకు సంబంధించి వాస్తవాలను వెల్లడిస్తూ.. ఈ నెల 1వ తేదీన చిత్తలూరు గ్రామానికి చెందిన, యనమల్ల శంకర్ అనే వ్యక్తి తనపై సురేష్ కుటుంబ సభ్యులు దాడి చేస్తున్నారని '100' నెంబర్‌కు, ఫిర్యాదు చేయడంతో పోలీసులు అక్కడికి వెళ్లారని తెలిపారు. ఇంటి గోడ నిర్మాణ వివాదంలో మద్యం మత్తులో ఉన్న సురేష్, శంకర్‌పై దాడి చేయగా జరిగిన తోపులాటలో, సురేష్ కిందపడి స్వల్పంగా గాయపడ్డాడని, అంతేకానీ పోలీసులు అతడిని కొట్టలేదని ఎస్పీ వివరించారు. పైగా విచారణకు వెళ్లిన కానిస్టేబుళ్లు శ్రీనివాస్, విక్రమ్‌లపై సురేష్, అతని కుటుంబ సభ్యులు దురుసుగా ప్రవర్తించి, కారంతో కూడిన కూరను వారి కళ్లలో విసిరి రాళ్లతో దాడికి దిగారని, ఈ దాడిలో ఒక కానిస్టేబుల్‌కు తల పగిలిందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడి చేసినందుకు గాను, సురేష్‌తో పాటు ఇద్దరిపై కేసు నమోదు చేసి, వైద్య పరీక్షల అనంతరం కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. పోలీసుల ప్రతిష్టను దెబ్బతీసేలా తప్పుడు ప్రచారాలు చేసే వారిపై చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఇలాంటి అపోహలను నమ్మవద్దని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

